TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 93 | గురువారం, ఆగస్టు 1, 2024 | కంప్లమెంటరీ కాపీ | పేజీలు : 4

## అందుకే మాకు పట్టం కట్టారు: సీతక్క



హైదరాబాద్: బిఆర్ఎస్ నాయకుల వేధింపులు తట్టుకోలేక ప్రజల కాంగ్రెస్‌కు పట్టం కట్టారని మంత్రి సీతక్క తెలిపారు. ఇంటింటికి ఉద్యోగం పేరుతో పది సంవత్సరాల నుంచి నిరుద్యోగులను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్న ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదని అడిగారు. శాసన సభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా సీతక్క ప్రసంగించారు. కెసిఆర్ పాలనలో పొరుగు సేవల ఉద్యోగులకు నెలల పాటు జీతాలు ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీల తల్లిదండ్రులు, చిరుద్యోగుల తల్లిదండ్రులు పెన్షన్లు బిఆర్ఎస్ ఎందుకు తీసేసిందని ప్రశ్నించారు. ధరణి పేరుతో పేదలకు పట్టాలు ఇవ్వకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇబ్బంది పెట్టలేదా? అని సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సబితా వర్సెస్ రేవంత్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై ఎందుకు కక్ష కట్టారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఆశాకిరణం అవుతావని తానే చెప్పానని, సిఎం అవుతావని కూడా చెప్పానని, మనస్ఫూర్తిగా రేవంత్‌రెడ్డిని ఆశీర్వదించానన్నారు. సబితక్క తనని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మాట వాస్తవమేనని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వ్యక్తిగతంగా జరిగిన సంభాషణ సభలో చెప్పారు కాబట్టే అప్పుడు జరిగిన పరిణామాలను సభలో చెప్పాల్సి వచ్చిందన్నారు. 2019లో మల్కాజిగిరిలో పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరిందని, మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానని సబితా హామీ ఇచ్చారని, కాంగ్రెస్ తనని అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే బిఆర్ఎస్‌లో సబితా చేరారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. తాను చెప్పింది నిజమో కాదో సబితక్క గుండె మీద చేయి వేసుకుని చెప్పాలని నిలదీశారు. అధికార కోసం కాంగ్రెస్‌ను వదిలి బిఆర్ఎస్‌లో చేరి మంత్రి పదవి తీసుకున్నారని ధ్వజమెత్తారు. తమ్ముడిగా తనని సబితక్క మోసం చేశారని కాబట్టే కెటిఆర్‌ను నమ్మవద్దని చెప్పానన్నారు.

## శ్రీశైలం 10 గేట్లు ఎత్తివేత



**శ్రీశైలం:** శ్రీశైలం జలాశయానికి క్రమంగా వరద తగ్గుతోంది. శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. శ్రీశైలం ప్రాజెక్టు 10 గేట్లు ఎత్తేసి 2.75 లక్షల క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు. శ్రీశైల ప్రాజెక్ట్‌కు ఇన్‌ఫ్లో 3.79 లక్షల క్యూసెక్కులుండగా ఔట్‌ఫ్లో 3.59 లక్షల క్యూసెక్కులు ఉంది. శ్రీశైలం జలాశయం గరిష్ట నీటిమట్టం 885 అడుగులుకాగా ప్రస్తుతం 883.9 అడుగులకు చేరింది. శ్రీశైలం జలాశయం గరిష్ఠ నీటిమట్టం 215.8 టిఎంసిలుకాగా ప్రస్తుతం నీటి నిల్వ 209.59 టిఎంసిలకు చేరుకుంది. పోతిరెడ్డిపాటు హెడ్‌రెగ్యులేటరీ నుంచి 25 వేల క్యూసెక్కులు, కల్వకుర్తి ఎత్తిపోతల నుంచి 1600 క్యూసెక్కుల, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 21,432 క్యూసెక్కుల, ఏడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

## టెహ్రాన్‌లో హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియే హత్య



టెహ్రాన్: ఇరాన్‌లోని టెహ్రాన్‌లో హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియే హత్యకు గురయ్యాడు. ఇరాన్ అధ్యక్షుడి ప్రమాణస్వీకారంలో పాల్గొనేందుకు టెహ్రాన్‌కు వెళ్లిన హనియేను చంపేశారు. హనియే ఎలా హత్యకు గురయ్యారనే వివరాలు ఇప్పటివరకు ఇరాన్ వెల్లడించలేదు. హనియే హత్య ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని ఇరాన్ సైన్యం పేర్కొంది. హమాస్ చీఫ్ హత్యకు ఇజ్రాయెల్ నిఘా సంస్థే కారణమని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో నెతన్యాహూ ప్రభుత్వం హనియేను చంపుతామని ప్రకటించిన విషయం తెలిసిందే. హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియే గత కొంత కాలంగా ఖతార్ లో నివసిస్తున్నారు. హనియే హత్యపై ఇప్పటివరకు అమెరికా, ఇజ్రాయెల్ స్పందించలేదు. హమాస్ చీఫ్ హనియే హత్యతో ఉద్రిక్తత మరింత పెరగనుంది.

## బతుకమ్మ చీరల కాంట్రాక్టును.... మీ బినామీలకు ఇవ్వలేదా?

**: రేవంత్ రెడ్డి**

హైదరాబాద్: పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మీ అనుభవాలు మీకు ఉన్నాయని, కానీ ప్రజలకు అనుభవాలు రావడంతో కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సిఎం రేవంత్ రెడ్డి చురకలంటించారు. సభ తప్పుదోవపట్టించడంతో కెటిఆర్‌కు ఇచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకోకుండా కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ద్రవ్య వినిమయ బిల్లుపై శాసన సభలో చర్చ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. సూచన అనే ముసుగులో మోసం అనే ప్రణాళికను ప్రజల మెదళ్లలో కెటిఆర్ చొప్పిస్తున్నారని, పది నెలలు పూర్తి కాని కాంగ్రెస్ పాలనపై కొన్ని వందల ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పదేళ్లలో బిఆర్ఎస్ నాయకులు ఏ పాలసీ తీసుకొచ్చారో చెప్పాలని నిలదీశారు. బతుకమ్మ చీరల కాంట్రాక్టును మీ బినామీలకు ఇచ్చి సూరత్ నుంచి తీసుకవచ్చారా? లేదా అనేది చెప్పాలని, బతుకమ్మ చీరల విషయంలో ఆడబిడ్డల తిరుగుబాటు చేశారా? లేదా? అనేది చెప్పాలని రేవంత్ డిమాండ్ చేశారు. సూరత్ నుంచి చీరలను తీసుకొచ్చి పేదలను మోసం చేశారని, సిరిసిల్ల నేతలతో ఎందుకు బతుకమ్మ చీరలు తయారు చేయించలేదని అడిగారు. వంద కోట్ల బతుకమ్మ చీరల బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించదన్నారు. క్రీడలలో క్రీడాకారులకు నైపుణ్యం కలిపిస్తామని, శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు ఎంఎంటిఎస్‌ను నిర్మిస్తామని కేంద్ర ప్రభుత్వం అంటే కెసిఆర్ ప్రభుత్వం ఎందుకు తిరస్కరించిందని ప్రశ్నించారు. పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని తాము చెప్పలేదని, ట్యాంక్‌బండ్‌లోని



నీటిని కొబ్బరి నీళ్ల చేస్తామని తాను ఎప్పుడూ చెప్పలేదని చురకలంటించారు. రేపు సాయంత్రం నాలుగు గంటలకు స్కిల్ వర్సిటీని ప్రారంభిస్తామని, స్కిల్ వర్సిటీ ప్రారంభోత్సవంలో ప్రతిపక్ష పార్టీ నుంచి వచ్చి పాల్గొనాలని రేవంత్ కోరారు. మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీతకు గ్రూప్-1 జాబ్ ఇస్తామని హామీ ఇచ్చారు.

## తెలంగాణ గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ... ప్రమాణ స్వీకారం



హైదరాబాద్: తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బుధవారం ప్రమాణం చేశారు. రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే, పుష్పగచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం పలువురు కిషన్‌రెడ్డి సహా మంత్రులు గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

## కేజ్రీవాల్, సిసోడియా, కవితల కస్టడీ పొడిగింపు

న్యూఢిల్లీ: ఎక్సైజ్ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జుడిషియల్ కస్టడీని ఆగస్టు 13 వరకు ఢిల్లీ కోర్టు పొడిగించింది.



బిఆర్ఎస్ ఎంఎల్‌సి కె కవిత కస్టడీని కూడా ప్రత్యేక న్యాయామూర్తి కావేరీ బవేజా ఆగస్టు 13 వరకు పొడిగిస్తూ బుధవారం ఆదేశాలు జారీచేశారు. ఇదే కుంభకోణానికి సంబంధించి సిబిఐ నమోదు చేసిన అవినీతి కేసులో సిసోడియా, కవితల జుడిషియల్ కస్టడీని ఆగస్టు 9 వరకు కోర్టు పొడిగించింది. ఇదివరకు విధించిన జుడిషియల్ కస్టడీ గడువు ముగియడంతో నిందితులను బుధవారం కోర్టులో హాజరుపరిచారు.

## పోక్సో కేసులో ముద్దాయికి ఉరి శిక్ష

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువడించింది. బాలికపై అత్యాచారం కేసులో దోషికి ఉరి శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు చెప్పింది. 2018లో నార్సింగిలో నాలుగున్నరేళ్ల బాలికపై దినేష్ అత్యాచారం చేసి, ఆపై హత్య చేశాడు. ఈ కేసులో 2021లోనే రంగారెడ్డి కోర్టు దోషికి ఉరిశిక్ష విధించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ నిందితుడు హైకోర్టును ఆశ్రయించాడు. ఇవాళ ఆ పిటిషన్‌పై విచారణ జరగ్గా రంగారెడ్డి కోర్టు తీర్పును రాష్ట్ర హైకోర్టు సమర్థించింది. కాగా, బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన యువకుడు సెంట్రింగ్ పనిచేసే కార్మికుడిగా పోలీసులు గుర్తించారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పీఠాధిపతి



మంత్రాలయం: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు బుధవారం హైదరాబాద్ లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాఘవేంద్రస్వామి శేషవస్త్రంతో ఆశీర్వదించి స్వామివారి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మఠం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య వేడుకలకు విద్యార్థికి ఆహ్వానం

**జన్నారం:** ఢిల్లీలోని ఎర్రకోటలో ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కిష్టాపూర్ హైస్కూల్ విద్యార్థి రాథోడ్ విష్ణువర్ధన్ కు ఆహ్వానం వచ్చింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ ప్రేరణ పోటీలు గత ఏప్రిల్ 9,10 తేదీల్లో ఇంటర్ ప్రభుత్వ కేంద్రీయ విద్యాలయాలకు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీ నిర్వహించారు.
ఆ పోటీల్లో మండలంలోని కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి విష్ణువర్ధన్ ఎంపికయ్యారు. అనంతరం ఆ విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని యావత్తు తెలంగాణ రాష్ట్రం నుండి బాలుర విభాగంలో గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో నిర్వహించిన జాతీయ విద్యాసదస్సుకు ఎంపికై, జులై 27 నుండి ఆగస్టు 3 వరకు ఆ సదస్సులో పాల్గొనే అవకాశం పొందాడు. ఆ విద్యార్థి ఢిల్లీ ఎర్రకోటలో ఆగస్టు 15న జరిగే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ మేరకు ఆ విద్యార్థికి ఆహ్వాన లేఖ బుధవారం పాఠశాలకు వచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం రాజన్న, సీనియర్ ఉపాధ్యాయుడు దముక కమలాకర్ మాట్లాడుతూ... తమ పాఠశాల విద్యార్థికి వచ్చే స్వాతంత్ర వేడుకల్లో ఎర్రకోటలో పాల్గొనడానికి ఆహ్వానం రావడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. మారుమూల ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు పేరు తెస్తున్న విద్యార్థికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, సెక్టోరియల్ ఆఫీసర్ సత్యనారాయణమూర్తి, మండల విద్యాధికారి విజయ్ కుమార్, ఏఏపీసీ చైర్మన్ మంగ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉండే ఎంపీలు, ఎమ్మెల్యేల షెడ్యూల్ ఇదే

అమరావతి: పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆగస్టు ఒకటో తేదీ నుంచి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉండి ప్రజల నుంచి అర్జీలు, పార్టీ శ్రేణుల నుంచి అభ్యర్థనలు స్వీకరిస్తారని జనసేన కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రతి నెలా కనీసం రెండు రోజుల పాటు పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు పార్టీ ప్రజాప్రతినిధులు కేంద్ర కార్యాలయంలో ఉండే షెడ్యూల్‌ను సిద్ధం చేశారు. ఒక్కో ప్రజాప్రతినిధి రెండ్రోజులపాటు కేంద్ర కార్యాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉంటారు. ప్రజల నుంచి అర్జీలు, పార్టీ శ్రేణుల నుంచి వచ్చే అభ్యర్థనలు, సూచనలు స్వయంగా స్వీకరిస్తారు. గురువారం నుంచి పార్టీ కార్యాలయంలో తేదీల వారీగా అందుబాటులో ఉండనున్న జనసేన ప్రజా ప్రతినిధుల వివరాలను పార్టీ కార్యాలయం వెల్లడించింది.

## రాహుల్ కులమేమిటని అడిగితే తప్పేమిటి?: కేంద్ర మంత్రి కిరేణ్ రిజిజు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని నీ కులమేమిటని అడగడంలో తప్పేమీ లేదని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరేణ్ రిజిజు అన్నారు. రాముల్ గాంధీ కూడా అదే పని చేస్తూ దేశాన్ని కులాల వారీగా చీల్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం నాడిక్కడ పార్లమెంట్ కాంప్లెక్స్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ లోక్‌సభలో మంగళవారం బిజెపి ఎంపి అనురాగ్ ఠాకూర్ ప్రసంగిస్తూ తమ కులమేమిటో తెలియని వారు కుల గణన గురించి మాట్లాడుతున్నారంటూ చేసిన వ్యాఖ్యను ప్రస్తావించారు. నిరంతరం ప్రజల కులాల గురించి మాట్లాడేది కాంగ్రెస్ నాయకులేనని ఆయన విమర్శించారు. ప్రజలను వారి కులం గురించి అడగడం ద్వారా దేశమ్మును్ని చీల్చడానికి కాంగ్రెస్ కుట్రపన్నిందని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ కులం గురించి ఎవరైనా మాట్లాడితే ఎందుకు ఇంత గగ్గోలు పెడుతున్నారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు నిరంతరం ప్రజలను వారి కులాల గురించి ప్రశ్నిస్తున్నారని ఆయన చెప్పారు. విలేకరులకు కలుసుకున్నపుడు ఆయన(రాహుల్) మీ కులమేమిటని అడుగుతారని, సాయుధ దళాల సిబ్బందిని కలిసినపుడు వారి కులమేమిటని అడుగుతారని, భారత్ జోడో యాత్ర సందర్భంగా ప్రజలను మీ కులమేమిటని అడుగుతారని రిజిజు ఎద్దేవా చేశారు. ప్రజల కులం గురించి వారు అడగవచ్చు కాని రాహుల్ కులం గురించి ఎవరు మాట్లాడకూడదంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కూడా రాహుల్‌ను సమర్థిస్తున్నారని, వారేమైనా పార్లమెంట్‌కు, దేశానికి అతీతులా అని ఆయన ప్రశ్నించారు. దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక వ్యవస్థను బలహీనపరిచేందుకు కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. హింసను వీధుల నుంచి పార్లమెంట్‌కు విస్తరించాలని కాంగ్రెస్ భావిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రజలను చీల్చడానికి కాంగ్రెస్ చేసే ప్రయత్నాలను బిజెపి సాగనివ్వబోదని ఆయన చెప్పారు. విలేకరుల ప్రశ్నకు ఆయన జవాబిస్తూ ప్రధాని మోడీ ఓబిసి కులానికి చెందిన వారని, ఆయన అన్ని కులాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని రిజిజు చెప్పారు.



ప్రతిపక్షాలు మొదటి నుంచి ఓబిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిల రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఆయన ఆరోపించారు. ప్రధాని మోడీ ఓబిసిల కోసం పనిచేస్తే మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ ఆ కులాలకు రిజర్వేషన్లను వ్యతిరేకించారని ఆయన చెప్పారు. మరో కేంద్ర మంత్రి రాందాస్ అథావలె మాట్లాడుతూ కుల గణన కోసం ప్రతిపక్షాలు డిమాండు చేస్తుండగా రాహుల్ గాంధీ కులం గురించి అడిగితే తప్పేముందని ప్రశ్నించారు. 70 ఏళ్లు అధికారంలో ఉన్న మీరు కుల గణన ఎందుకు జరపలేదని ఆయన కాంగ్రెస్‌ను ప్రశ్నించారు.

### కోచింగ్ సెంటర్ దుర్ఘటనపై...

## ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం




న్యూఢిల్లీ: ఢిల్లీ ఓల్డ్ రాజేంద్రనగర్ లోని ఐఎఎస్ కోచింగ్ సెంటర్ సెల్లార్ లోకి వరద నీరు ప్రవేశించి ముగ్గురు యుపిఎస్‌సి విద్యార్థులు మృతి చెందిన సంఘటనపై అధికారులను బాధ్యులను చేస్తూ ఢిల్లీ హైకోర్టు బుధవారం మందలించింది. "ఉచితాల సంస్కృతి" కారణంగానే పన్నులు వసూలు కాక, మౌలిక సౌకర్యాల అభివృద్ధి లోటై ఇలాంటి విషాద సంఘటనలకు దారి తీస్తున్నాయని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సంఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేపట్టాలని హైకోర్టు సూచించింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, పోలీస్ డిప్యూటీ కమిషనర్, ఈ కేసు దర్యాప్తు అధికారి శుక్రవారం కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది. తాత్కాలిక చీఫ్‌జస్టిస్ మన్మోహన్, జస్టిస్ తుషార్‌రావు గేదెలతో కూడిన ధర్మాసనం ఢిల్లీ పోలీస్ చర్యల తీరును ఆక్షేపించింది. కోచింగ్ సెంటర్ బయట కారు నడుపుతున్న వ్యక్తిపై ఢిల్లీ పోలీస్‌లు చర్య తీసుకున్నారని, కానీ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ అధికారులపై చర్యలు తీసుకోలేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాజేంద్ర నగర్ ప్రాంతం లోని డ్రైన్లపైనున్న అన్ని ఆక్రమణలను శుక్రవారం లోగా తొలగించాలని కోర్టు ఆదేశించింది." ఇది చాలా తీవ్ర సంఘటన. నగరంలో భారీ ఎత్తున మౌలిక సౌకర్యాల వైఫల్యం. " అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. క్షేత్రస్థాయిలో పౌర సంబంధ అధికారులు ఉన్నప్పటికీ, ఇటువంటి సంఘటనలు జరగడం ఆందోళనకరం. బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణమౌతున్నా సరైన డ్రైనేజీ సౌకర్యం ఉండడం లేదు. " మీ అధికార యంత్రాంగం దివాళా తీసిందా? జీతాలు చెల్లించడానికి నిధులు లేకుంటే , మౌలిక సదుపాయాలను ఎలా అభివృద్ధి చేస్తారు" అని ధర్మాసనం ప్రశ్నించింది.
" మీరు ఉచితాల సంస్కృతిని కోరుకుంటున్నారు. పన్నులను వసూలు చేసి కనీస మౌలిక సౌకర్యాలకు డబ్బులు ఖర్చు పెట్టకపోవడం వల్లనే చివరకు ఇలాంటి సంఘటనలకు దారి తీస్తున్నాయి " అని ధర్మాసనం మండిపడింది. జులై 24న సెల్లార్‌లో ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన సంఘటనపై ఉన్నత స్థాయి దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ న్యాయవాది రుద్ర విక్రమ్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ఈ విచారణ చేపట్టింది. నగరం లోని సెల్లార్లలో వందలాది లైబ్రరీలు నిర్వహిస్తున్నారని పేర్కొంటూ దాఖలైన పిటిషన్‌పై కూడా హైకోర్టు విచారణ చేపట్టింది. ఢిల్లీ నగరంలో మంచినీళ్లు లేవని, సరఫరాకు కావలసిన నీరు అందడం లేదని ప్రజలు నిరసనలు, ఆందోళనలు సాగించిన నేపథ్యంలో మరునాడే నగరంలో వరదలు ముంచెత్తాయని హైకోర్టు వ్యాఖ్యానించింది.
"ఉచిత సంస్కృతి కావాలో, లేక సరైన మౌలిక సౌకర్యాలు కావాలో, మీరు చూడవలసిన అవసరం ఉంది. ఢిల్లీ జనాభా 3.3 కోట్లున్నా 6నుంచి 7 లక్షల మందికి సరిపడేలా ప్లాను చేశారు. మౌలిక సౌకర్యాలు విస్తరింప చేయకుంటే అనేక మంది ప్రజానీకానికి ఎలా సౌకర్యాలు సమకూర్చగలుగుతారు? వ్యవస్థలో ఏదో దుర్బుద్ధి ఉంది. పరిపాలనాధికారులు దీనిపై దృష్టి కేంద్రీకరించాలి "అని కోర్టు సూచించింది. ఈ కేసు పిటిషన్‌లో కక్షిదారుగా ఢిల్లీ పోలీస్‌ను హైకోర్టు చేర్చింది. దీనిపై ఆగస్టు 2న విచారణ చేపట్టనుంది.


## జీవిత, వైద్య బీమాపై జిఎస్‌టి ఉపసంహరించండి: గడ్కరీ





న్యూఢిల్లీ: జీవిత, వైద్య బీమా ప్రీమియంలపై విధించిన 18 శాతం గూడ్సు అండ్ సర్వీసెస్ ట్యాక్స్(జిఎస్‌టి)ని ఉపసంహరించాలని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం కేంద్ర ఆరోగ్య మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. ఇన్సూరెన్స్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం నాగపూర్ విభాగం తనకు సమర్పించిన విజ్ఞాపనకు సంబంధించి గడ్కరీ ఆర్థిక మంత్రికి రాసిన లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జిఎస్‌టి విధించడం అస్థిర జీవితంపై పన్ను విధించడమేనని గడ్కరీ పేర్కొన్నారు. తన కుటుంబ భద్రత కోసం అస్థిరమైన జీవితానికి బీమా కల్పించుకునే వ్యక్తి కట్టే ప్రీమియంలపై జిఎస్‌టి విధించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. జీవిత బీమా, వైద్య బీమా ప్రీమియంలపై విధించిన 18 శాతం జిఎస్‌టిని ఉపసంహరించాలని ఆయన తన లేఖలో ఆర్థిక మంత్రిని కోరారు. వైద్య బీమా ప్రీమియంలపై జిఎస్‌టి విధించడం వల్ల ఆ రంగానికి చెందిన వ్యాపార అభివృద్ధికి అవరోధం కాగలదని ఆయన పేర్కొన్నారు.

## పూజా ఖేడ్కర్ అభ్యర్థిత్వం రద్దు



ముంబై: ప్రొబేషనరీ ఐఎఎస్ అధికారిణి పూజా ఖేడ్కర్ పొవిజనల్ అభ్యర్థిత్వాన్ని రద్దు చేసినట్లు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యుపిఎస్‌సి) బుధవారం ప్రకటించింది. భవిష్యత్తులో ఆమె అన్ని యుపిఎస్‌సి పరీక్షలు లేదా ఎంపికలలో పాల్గొనేందుకు అవకాశం లేకుండా ఆమెపై యుపిఎస్‌సి శాశ్వతంగా నిషేధం విధించింది. అందుబాటులో ఉన్న అన్ని రికార్డులను యుపిఎస్‌సి పరిశీలించి సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్(సిఎస్‌ఇ)-2022 నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని గుర్తించినట్లు యుపిఎస్‌సి ఒక ప్రకటనలో తెలిపింది. సిఎస్‌ఇ-2022 కోసం ఆమె ప్రొవిజినల్ క్యాండిడేచర్‌ను రద్దు చేసినట్లు యుపిఎస్‌సి తెలిపింది. భవిష్యత్తులో అన్ని యుపిఎస్‌సి పరీక్షలు లేదా ఎంపికల నుంచి ఆమెను శాశ్వతంగా బహిష్కరించినట్లు తెలిపింది. నకిలీ పత్రాల ద్వారా తన గుర్తింపును సమర్పించి మోసపూరితంగా పరిమితికి మించి పరీక్షలను రాసినందుకు పూజా మనోరమ దిలీప్ ఖేడ్కర్‌కు జులై 18న షోకాజ్ నోటీసు అందచేసినట్లు యుపిఎస్‌సి తెలిపింది. జులై 25లోగా తన సమాధానాన్ని అందచేయాలని ఆదేశించగా అవసరమైన పత్రాలు సేకరించుకోవడానికి తనకు ఆగస్టు 4 వరకు గడువు ఇవ్వాలని పూజా ఖేడ్కర్ కోరినట్లు యుపిఎస్‌సి తెలిపింది. అయితే చివరి అవకాశంగా జులై 30 సాయంత్ర 3.30 గంటల లోగా తన సమాధానాన్ని అందచేయాలని ఆదేశించగా గడువులోపల సంజాయిషీని సమర్పించడంలో ఆమె విఫలమయ్యారని యుపిఎస్‌సి తెలిపింది.

## బస్వాపూర్ రిజర్వాయర్ భూనిర్వాసితులకు నిధులు మంజూరు చేయాలి: కుంభం అనిల్

యాదాద్రి భువనగిరి: బస్వాపూర్ ప్రాజెక్టు (నృసింహస్వామి రిజర్వాయర్) నిర్మాణంలో తమ భూములు, ఇండ్లు, కోల్పోయిన భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన భూ నిర్వాసితులకు, బాధితులకు అలాగే చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులైన గిరిజన కుటుంబాలకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లించేందుకు నిధులు మంజూరు చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శాసనసభ దృష్టికి తీసుకువెళ్లారు. మంగళవారం అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో భువనగిరి నియోజకవర్గం గురించి ప్రస్తావించారు. నియోజకవర్గ పరిధిలోని రైతు రుణమాఫీ పై మూసి ప్రక్షాళన పై సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తమ ధనిక రాష్ట్ర పాలనలో ఏరైతుకు కూడా సరిగ్గా రుణమాఫీ చేయలేదని, అలాగే మూసి ప్రక్షాళనకు కూడా డబ్బులు కేటాయించకపోగా, యాదాద్రి భువనగిరి జిల్లాకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆయన ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడమే కాకుండా మూసి ప్రక్షాళన కోసం మొదటి విడతగా 1500 కోట్ల రూపాయలు కేటాయించిందని అనిల్ ప్రశంసించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో నుంచి ప్రవహిస్తున్న మూసి నదీ వికారాబాద్ జిల్లాలో పుట్టి హైదరాబాద్, రంగారెడ్డి మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రవహించి నల్లగొండ మీదుగా వాడపల్లి వద్ద సముద్రంలో కలుస్తుందన్నారు. ఇక్కడి ప్రజలు గతంలో 20, 30 సంవత్సరాల క్రితం మూసి నీటిని సాగునీటి అవసరాలే కాకుండా, త్రాగు నీటికి కూడా ఉపయోగించే వారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ జల కాలుష్యంతో పాటుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో పోచంపల్లి మండల కేంద్రంలో చౌటుప్పల్ పరిశ్రమలు ట్యాంకర్ల ద్వారా కలుషిత నీటిని మూసీ నదిలో కలపడం వల్ల మూసి విషతుల్యమవుతుందని ఆయన ఆరోపించారు. నేడు అనేక పార్టీలు, సంఘాలు మూసి నది కాలుష్యంపై మాట్లాడుతున్నాయని, సిపిఎం పార్టీ సుందరయ్య భవన్ లో మూసి ప్రక్షాళన పై సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.



కాలుష్య కారక పరిశ్రమల నుంచి వెలువడే రసాయనాలను శుద్ధిచేసి నీటిలోకి విడుదల చేస్తున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలాగే సంబంధించిన రసాయనిక పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా శాసనసభ ద్వారా కోరారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న భూనాదిగాని కాలువ, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బొల్లెపల్లి కాల్వల వెడల్పు కోసం నిధులు కేటాయించాలని, దీని ద్వారా 60 వేల ఎకరాలు సాగుబాటిలోకి వచ్చే అవకాశం ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బస్వాపూర్ ప్రాజెక్టు ( నృసింహస్వామి రిజర్వాయర్) చాలా ముఖ్యమైందని, బస్వాపూరం ప్రాజెక్టు (రిజర్వాయర్) ను గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుతం ఉన్న డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క సందర్శించారని, ఆయనతో కలిసి 40 కిలోమీటర్లు పాదయాత్ర చేసి వారి సమస్యలు తెలుసుకున్నానని గుర్తు చేశారు. బస్వాపురం రిజర్వాయర్ భూ నిర్వాసితుల సమస్యలు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు తెలుసునని, బస్వాపూరం ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద 200 కోట్లు కేటాయించాలని, వారందరికీ ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అందించి, నష్టపరిహారం అందని ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని, అందుకు నిధులు కేటాయించాలని అనిల్ శాసనసభ ద్వారా ప్రభుత్వానికి కోరారు

## ఏసిపి చేతుల మీదుగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నోట్ బుక్ ల పంపిణీ



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ వేములవాడ:** వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు మధు మహేష్ 54 వ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏసిపి శేషాద్రిని రెడ్డి చేతుల మీదుగా 60 మంది విద్యార్థిని, విద్యార్థులకు 420 ఫార్మెటివ్ అసైన్‌మెంట్ బుక్కులు మరియూ పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ మిత్రులతో కలిసి ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా ఉండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గొంగళ్ళ కుమార్ మాట్లాడుతూ కోవిడ్ సమయం నుండి నేటి వరకు 1192 రోజులుగా నిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ట్రస్ట్ ను ఆశ్రయించిన వారికి లేదనకుండా దాతల సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ జన్మదిన సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో ఇంకా ఎంతో మందికి సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ సభ్యులు నగుబోతు రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, తోట రాజు, నక్క వేణు, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, గొండ ప్రసాద్, నక్క అశోక్, పాఠశాల సిబ్బంది యాదగిరి, కిషన్, బాలరాజు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియూ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

గురువారం, ఆగస్టు 1, 2024

### భార్య, భర్తలు...

# జేసీగా...ఎస్పీగా!

ఎందరో ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లు రాష్ట్రంలో విధులు నిర్వహిస్తున్నారు. కానీ ఏపీలో మాత్రం ఒక ఐఏఎస్, ఒక ఐపీఎస్ మాత్రం అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు. ఎందుకంటే ఈ ఇద్దరు బ్యూరోక్రాట్లు ప్రేమించి వివాహం చేసుకుని ఒకటి కావడమే. మరీ ముఖ్యంగా వీరిద్దరూ ఒకేచోట ఏలూరు జిల్లాలో పనిచేస్తుండటమే మరింత మంది దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ ఇద్దరూ ఎవరో కాదు.. ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిశోర్, ఏలూరు జాయింట్ కలెక్టర్ పెద్దిటి ధాత్రిరెడ్డి. వీరిలో కొమ్మి ప్రతాప్ శివ కిశోర్ ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లాకు చెందిన వారు కాగా, ధాత్రి రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన తెలంగాణ అమ్మాయి. ధాత్రిరెడ్డి, కిశోర్.. ఇద్దరూ ఐఐటీ, ఖరగ్‌పూర్‌లో ఇంజనీరింగ్ చదివారు. విశాఖ ఏజెన్సీలో ఉద్యోగం చేస్తున్న సమయంలో ఒకర్నొకరు ఇష్టపడి గతేడాది చివర్లో వీరిద్దరూ వివాహం చేసుకున్నారు.కొమ్మి ప్రతాప్ శివ కిశోర్ 2019 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఆయన స్వస్థలం నెల్లూరు జిల్లా వరిపాడు మండలం చుంచులూరు గ్రామం. తండ్రి కొమ్మి నారాయణ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. తల్లి నిర్మల గృహిణి. చుంచులూరులోని జిల్లా పరిషత్ హైస్కూలులో ఒకటి నుంచి 8వ తరగతి వరకు చదువుకున్నారు శివ కిశోర్. నెల్లూరు జిల్లా కృష్ణాపురంలోని జవహర్ నవోదయ స్కూల్లో 9, 10వ తరగతులు చదివారు. ఐఐటీ ఖరగ్‌పూర్‌లో బయో టెక్నాలజీ, బయో కెమికల్ ఇంజనీరింగ్ పట్టా అందుకున్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన వెంటనే బెంగళూరులో ప్రముఖ సంస్థలో ఉద్యోగంలో చేరారు. సీనియర్ సైంటిస్ట్‌గా ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్‌లో 4 ఏళు పనిచేశారు. రీసెర్చ్ కన్సల్‌టెంట్, స్టూడెంట్ అడ్వయిజర్‌గానూ పనిచేశారు. ఉద్యోగం చేస్తూనే సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యారు. తొలి రెండు ప్రయత్నాల్లో సివిల్స్ రాలేదు. మూడోసారి పట్టుదలతో సాధించారు. 153వ ర్యాంకు సాధించి ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. 2018లో హైదరాబాద్ సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అకాడమీలో శిక్షణ పూర్తిచేసుకున్న శివ కిశోర్‌కు కర్నూలు జిల్లాలో ట్రైనీ ఐపీఎస్‌గా తొలి పోస్టింగ్ ఇచ్చారు. ఎమ్మిగనూరు నుంచి ఆయన కెరీర్ ప్రారంభమైంది. ప్రతాప్ కిషోర్ .. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి ఏఎస్పీగా పనిచేశారు. ఆ సమయంలోనే ప్రధాని సిల్వర్ కప్ అందుకున్నారు. సమర్థుడైన యువ అధికారిగా పేరు తెచ్చుకున్న ప్రతాప్ శివ కిషోర్ ను తాజాగా ప్రభుత్వం ఏలూరు జిల్లా ఎస్పీగా నియమించింది. పెద్దిటి ధాత్రిరెడ్డి తెలంగాణలోని యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం గుండ్లబావి గ్రామంలో జన్మించారు. ధాత్రిరెడ్డి విద్యాభ్యాసం హైదరాబాద్‌లో సాగింది. 2001 నుంచి హైదరాబాద్‌లోని జోసఫ్ పబ్లిక్ స్కూల్‌లో ఆమె చదివారు. ఎస్‌టీ ప్యాట్రిక్స్ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదివారు. 2011 నుంచి 2015 వరకు ఐఐటీ, ఖరగ్‌పూర్‌లో ఇంజనీరింగ్ చేశారు. తొలుత ధాత్రిరెడ్డి కూడా ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. 2019లో ఐపీఎస్ సాధించి ఖమ్మం జిల్లాలో పనిచేశారు. ఐఏఎస్ సాధించాలనే పట్టుదలతో మళ్లీ పరీక్ష రాసి సివిల్స్‌లో 46వ ర్యాంకు సాధించారు. ఒడిశా కేడర్ అధికారిణిగా 2020 అక్టోబరులో సబ్ కలెక్టర్‌గా కెరీర్ ప్రారంభించారు. 2023లో ఏపీ కేడర్‌కు బదిలీ అయ్యారు ధాత్రిరెడ్డి. పాడేరు సబ్ కలెక్టర్‌గా విధుల్లో చేరారు. అదే సమయంలో చింతపల్లి ఏఎస్పీగా కిశోర్ బాధ్యతలు చేపట్టారు. ఏజెన్సీ ప్రాంతంలో మారుమూల ప్రాంతాల్లోనూ గొప్పగా పనిచేసి మంచి పేరు సంపాదించారు. ఈ సమయంలోనే ఒకర్నొకరు ఇష్టపడి, పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నారు.చింతపల్లి, పాడేరు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతాలైనా ఇరువురికీ గ్రామీణ వాతావరణం నుంచి వచ్చిన నేపథ్యం, సేవా దృక్పథం ఉండటంతో ప్రజలతో చక్కగా కలిసిపోయారు. పేదలకు సాధ్యమైనంత సేవ చేయాలనేది ఈ జంట ఆలోచన. గిరిజనుల పిల్లలకు ప్రతి ఒక్కరికీ విద్య అందేలా వీరిద్దరూ చర్యలు తీసుకున్నారు. పిల్లలను పాఠశాలలకు తప్పనిసరిగా పంపించేవిధంగా తల్లిదండ్రులను ఒప్పించడంలో విజయవంతం అయ్యారు. ధాత్రిరెడ్డి. చదువుకునే రోజుల నుంచే ఆమె సేవా కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి పెట్టే వారు. 2016లోనే ఫీడ్ ఇండియా అనే ఎన్‌జీవోను స్థాపించారు. ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిశోర్, ఏలూరు జాయింట్ కలెక్టర్ పెద్దిటి ధాత్రిరెడ్డి. వీరిలో కొమ్మి ప్రతాప్ శివ కిశోర్ ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లాకు చెందిన వారు కాగా, ధాత్రి రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన తెలంగాణ అమ్మాయి. ధాత్రిరెడ్డి, కిశోర్.. ఇద్దరూ ఐఐటీ, ఖరగ్‌పూర్‌లో ఇంజనీరింగ్ చదివారు. విశాఖ ఏజెన్సీలో ఉద్యోగం చేస్తున్న సమయంలో ఒకర్నొకరు ఇష్టపడి గతేడాది చివర్లో వీరిద్దరూ వివాహం చేసుకున్నారు.కొమ్మి ప్రతాప్ శివ కిశోర్ 2019 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ఆయన స్వస్థలం నెల్లూరు జిల్లా వరిపాడు మండలం చుంచులూరు గ్రామం. తండ్రి కొమ్మి నారాయణ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. తల్లి నిర్మల గృహిణి. చుంచులూరులోని జిల్లా పరిషత్ హైస్కూలులో ఒకటి నుంచి 8వ తరగతి వరకు చదువుకున్నారు శివ కిశోర్.

# స్వశక్తి రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ - మైక్రో ఎంటర్ప్రైజెస్ విస్తరణకు కట్టుదిట్టమైన చర్యలు
- కరీంనగర్ మిల్క్ సొసైటీ తో సమన్వయం చేసుకొని 1800 పాడి పశువుల యూనిట్ల ఏర్పాటు
- స్కూల్ యూనిఫామ్ కుట్టు పనిలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచిన సిరిసిల్ల
- ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల:** ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణాలతో మహిళలు ఆదాయ వనరులను సృష్టించి, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు ఆదాయ వనరులు కల్పన దిశగా ప్రభుత్వం రూపొందించిన పలు ప్రణాళికలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ముందుగా వివరించారు. ప్రతి యూనిట్ ఏర్పాటు తీసుకోవాల్సిన చర్యలు, దీని వల్ల కలిగే లాభాలను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు దాదాపు లక్ష కోట్ల రూపాయల రుణాలు అందజేసి ఆర్థికంగా వారిని బలోపేతం చేయాలని ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రూపొందించిందని అన్నారు. ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో ఉన్న మహిళా సంఘాలకు 500 కోట్ల రూపాయల రుణాలు అందజేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని, స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణాలను చిన్నచిన్న వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు తమకు అందే రుణాలను వినియోగించి ఆదాయ వనరులను సృష్టించుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళా సంఘాలకు వివిధ వ్యాపారాల ఏర్పాటు పట్ల అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేసిందని అన్నారు. పాడి పశువులు, కుట్టు మిషన్ కేంద్రాలు, మీ సేవా కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, పౌల్ట్రీ, ఆహార శుద్ధి కేంద్రాలు కష్టం హైరింగ్ సెంటర్స్, మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్స్, మిల్క్ పార్లర్స్, క్యాంటీన్లు, ఈవెంట్ మేనేజ్మెంట్ ,ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ మొదలగు రంగాలలో మహిళలు వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సలహాలు ఇతర సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం అందిస్తుందని అన్నారు. ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 1800 , ఈడి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మరో 600 పాడి పశువుల యూనిట్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, కరీంనగర్ మిల్క్ డైరీ యూనిట్ తో వీరిని సమన్వయం చేస్తామని, ఆసక్తి అర్హత కలిగిన మహిళా సంఘాల ద్వారా వీటిని ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లాలో 5123 మైక్రో ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేయాలని లక్ష్యం నిర్దేశించుకున్నామని, ప్రస్తుతం ఉన్న 3392 వ్యాపార యూనిట్ల విస్తరణ, 1607 నూతన వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో ఉన్న వ్యాపార యూనిట్లు నడిపే మహిళా సంఘాలతో చర్చించి వారి అనుభవాలను కలెక్టర్ తెలుసుకున్నారు . వ్యాపార అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. మహిళా సంఘాల ద్వారా మన జిల్లాలో 31 యూనిట్ లు ఏర్పాటు చేసి స్కూల్ ఏకరూప దుస్తులు కుట్టించామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కొట్టే అవకాశం కల్పించి, కుట్టుకూలీ ధర పెంచడం పట్ల మహిళా సంఘాల సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఏకరూప దుస్తులు కుట్టడంలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచినందుకు మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అభినందించి సత్కరించారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 120 ఆహార శుద్ధి కేంద్రాల, 5 కష్టం హైరింగ్ సెంటర్లు, 1 మిల్క్ పార్లర్, 4 అమ్మ క్యాంటీన్లు, 1 ఈ వెట్ మేనేజ్మెంట్ , 1 ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏర్పాటు లక్ష్యంగా పని చేస్తున్నామని, ఆసక్తి అర్హత కలిగిన మహిళ సంఘాలచే వీటిని ఏర్పాటు చేయించి ఆర్థికంగా నిల దొక్కుకునేందుకు సంపూర్ణ సహకారం అందజేస్తామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా మీ సేవ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, మన సిరిసిల్ల జిల్లాలో 10 నూతన మీ సేవా కేంద్రాలను మహిళలచే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, అదనపు డి ఆర్ డి ఓ శ్రీనివాస్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు సరిత డి ఓ కరీంనగర్ డైరీ డాక్టర్ జయకర్ పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి ఈ డి ఎస్ సి కార్పొరేషన్ స్వప్న డిడిఎం నాబార్డ్ దిలీప్ లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున్ జిఎం ఇండస్ట్రీస్ భారతి పిడిఎఫ్ శ్రీనివాస్ జోనల్ మేనేజర్ శ్రీనిధి రవికుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, దొంగతనం కేసులలో నిందితులుగా ఉన్న వారు వారి నేరప్రవృతిని మార్చుకోవాలి: జిల్లా ఎస్ పి అఖిల్ మహాజన్





**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ గంభీరావుపేట:** గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ ను బుధవారం రోజున జిల్లా ఎస్ పి అఖిల్ మహాజన్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి, దొంగతనం కేసులలో పట్టుబడిన వారికి బుధవారం రోజున స్టేషన్ పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించి తమ తమ నెరప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేధాలలని లేనియెడల హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు ఎస్ పి హెచ్చరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో గతంలో గంజాయి, దొంగతనం కేసులలో ఉన్న పాత నెరస్థులపై పోలీస్ నిఘా ఎప్పుడు ఉంటుందని, వారు తమ తమ నెరప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేధాలలని లేనియెడల హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని,గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని,జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ & డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు. అనంతరం గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.... ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు.సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందరి దగ్గర ఉండాలని,గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రామ్మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాలువపై బ్రిడ్జి నిర్మాణం జరిగేనా?

### వాహనం అదుపు తప్పితే కాలువ లోకే

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:** అనంతగిరి ఆర్ అండ్ ఆర్ కాలనీ వెళ్ళడానికి రోడ్డు నిర్మాణం జరిగినా కాలువపై బ్రిడ్జి నిర్మాణం చేయకపోవడం శోచనీయం అనంతగిరి పోచమ్మ టెంపుల్ కు నిత్యం భక్తులు అదే దారి వెంబడి వస్తూంటారు కొందరు వాహన దారులు పడ్డ సందర్భాలు కూడ ఉన్నాయి ప్రక్కన డైవర్సన్ మట్టి రహదారి పోసినా మొత్తం వర్షం నీరు ఉండి ప్రజలు కొంచెం ప్రక్కకు వెళ్లిన కాలువలో పడిపోయే ప్రమాదం ఉన్నా హెచ్చరిక బోర్డు చేయకపోవడం బ్రిడ్జి నిర్మాణం చేస్తానని గత ప్రభుత్వం పలుమార్లు హామీలు ఇచ్చినా నోటిమాటలకే పరిమితమైనవి తప్ప బ్రిడ్జి నిర్మాణం పనులు మాత్రం జరగలేదు ఇకనైనా బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన కమీషనర్ అభిషేక్ మొహంతి




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ గన్నేరువరం:** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో గన్నేరువరం పోలీస్ స్టేషన్ ను బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్ తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా ప్రవేశపెట్టబడిన నూతన చట్టాల అమలు జరిగేలా చూడాలన్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం పోలీస్ స్టేషన్ ఎస్సై నరేష్ ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుడే కథపై నమ్మకం కుదిరింది..

### మ్యూజిక్‌షాప్ మూర్తి సక్సెస్ మీట్‌లో చాందినీ చౌదరి



అజయ్ ఘోష్, చాందిని చౌదరి కాంబోలో వచ్చిన మూవీ మ్యూజిక్ షాప్ మూర్తి. శివ పాలడుగు దర్శకత్వం వహించాడు. ఈ చిత్రంలో ఆమని, అమిత్ శర్మ, భాను చందర్, దయానంద్ ఇతర ప్రధాన పాత్రలు పోషించారు. బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ సక్సెస్ మీట్ ఏర్పాటు చేసింది. సినిమా ప్రతీ ఒక్కరి జీవితాన్ని ప్రతిబింబిస్తుందని ఈ సందర్భంగా అజయ్ ఘోష్ అన్నారు. సినిమాకు మద్దతుగా నిలిచిన ప్రేక్షకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. మొదట్లోనే ఈ సినిమా కథపై తనకు నమ్మకం కుదిరిందని చాందినీ చౌదరి చెప్పింది. ఇప్పుడు ఓటీటీలో కూడా మంచి స్పందన వస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులకు సినిమా కనెక్ట్ అవ్వాలని ఆతృతగా ఎదురుచూశాం. అనుకున్నట్టుగానే జరిగింది. సోషల్ మీడియాలో సినిమా గురించి నడిచిన చర్చ ఎంగేజింగ్‌గా ఉండటంతో సినిమాపై క్యూరియాసిటీ పెరిగింది. ఈ సినిమా కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికి ప్రత్యేకించి డైరెక్టర్ శివకు ధన్యవాదాలు. ఈ సినిమా త్వరలోనే ఇతర భాషల్లో కూడా అందుబాటుకి వస్తుందని చెప్పుకొచ్చింది చాందినీ చౌదరి. ఇది నాకు మొదటి సినిమా. మ్యూజిక్ షాప్ మూర్తి తెరకెక్కించిన తర్వాత సినిమాలను ఎలా తీయాలి.. ఎలాంటి సవాళ్లు ఎదుర్కోవాలనే అంశాలపై పూర్తి స్పష్టత వచ్చిందని డైరెక్టర్ శివ అన్నాడు.

## కావ్యం లాంటి సినిమా...!



'ఇందులో నా పాత్ర పేరు ధరణి. చాలా హైపర్‌గా అల్లరిగా ఉంటా. ప్రతి అమ్మాయి తనకు తాను రిలేట్ చేసుకునేలా నా పాత్ర ఉంటుంది. చాలా బ్యూటిఫుల్ క్యారెక్టరైజేషన్. ఇదొక అందమైన కావ్యం లాంటి సినిమా. అద్భుతమైన స్క్రిప్ట్. మంచి సినిమా చేశానని సంతృప్తిగా ఉంది' అని కథానాయిక మోక్ష ఆనందం వ్యక్తం చేసింది. యువహీరో కృష్ణవంశీకి జోడీగా ఆమె నటించిన చిత్రం 'అలనాటి రామచంద్రుడు'. చిలుకూరి ఆకాశ్‌రెడ్డి దర్శకుడు. హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మాతలు. ఆగస్ట్ 2న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మోక్ష సోమవారం విలేకరులతో ముచ్చటించింది. 'ఈ పాత్ర కోసం చాలా హార్డ్ వర్క్ చేశా. సెకండాఫ్ అంతా మనాలీలో సాగుతుంది. చలికాలం మైనస్ డిగ్రీలలో షూట్ చేశాం. ఈ కథలో నేచర్ ఫిలాసఫీ ఉంది. దాన్ని క్యాప్చర్ చేయడం సవాల్‌తో కూడుకున్న విషయం. దర్శకుడు ఈ కథ చెప్పినప్పుడు ఈ పాత్ర నాకోసమే పుట్టిందనిపించింది. ఆయన విజన్ ఉన్న దర్శకుడు. చాలా హానెస్ట్‌గా తీశారు. అమలాపురం, వైజాగ్‌లో కొంత భాగం షూటింగ్ చేశాం. అక్కడి జనం నన్ను సొంత కూతురిలా చూసుకున్నారు. సంగీత పరంగా, సాహిత్య పరంగా, టేకింగ్ పరంగా కొత్త అనుభూతిని పంచే సినిమా ఇది. అందరికీ నచ్చుతుంది' అంటూ నమ్మకం వ్యక్తం చేసింది మోక్ష.


# ధనుష్‌కి తమిళ ప్రొడ్యూసర్ కౌన్సిల్ షాక్...



తమిళ అగ్రహీరో ధనుష్‌పై తమిళ చలనచిత్ర నిర్మాతల మండలి (టీఎఫ్‌పీసీ) అగ్రహం వ్యక్తంచేసింది. అంతేకాక, అతని విషయంలో కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకుంది. కొందరు నిర్మాతల దగ్గర అధికమొత్తంలో అడ్వాన్స్‌లు తీసుకొని, షూటింగ్స్‌కి సహకరించడంలేదన్నది ధనుష్‌పై అభియోగం. దీనిపై టీఎఫ్‌పీసీ తీవ్ర అభ్యంతరం వెలిబుచ్చింది. తమిళ చలనచిత్ర నిర్మాతల మండలి సోమవారం చెన్నైలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు సినీనిర్మాతలు, పంపిణీదారులు, ఎగ్జిబిటర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తమిళ సినిమా అభ్యున్నతి కోసం కమిటీ కొన్ని నిర్ణయాలు తీసుకున్నది. ఆగస్ట్ 16 నుంచి కొత్త సినిమాల ప్రారంభాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని, అలాగే ఈ ఏడాది నవంబర్ 1 నుంచి సినిమా సంబంధిత కార్యకలాపాలను కూడా ఆపివేయాలని నిర్ణయించింది. సినిమా నిర్మాణ వ్యయం, హీరోల పారితోషికాలు, ఇతర ఖర్చులపై నియంత్రణ కోసం టీఎఫ్‌పీసీ ఈ నిర్ణయాలను తీసుకుంది.


ఇందులో భాగంగానే హీరో ధనుష్ విషయంలో కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంది. కొత్త సినిమాలకు ధనుష్‌ని తీసుకునే ముందు, అతనికి అడ్వాన్సులు ఇచ్చిన్న పాత నిర్మాతలను సంప్రదించాలని కౌన్సిల్ కోరింది. గత ఏడాది శ్రీ తేనాండాళ్ ఫిల్మ్స్ సంస్థ నుంచి ధనుష్ భారీ మొత్తంలో అడ్వాన్స్ అందుకున్నాడని, కానీ షూటింగ్‌కి మాత్రం రాలేదనే అభియోగం ఉందని టీఎఫ్‌పీసీ తెలిపింది. ఇలా ధనుష్ చాలామంది నిర్మాతల నుంచి అడ్వాన్స్‌లు అందుకున్నందున, నటుడు ధనుష్‌తో కొత్త సినిమాను ప్రారంభించే ముందు సదరు నిర్మాతలు తమిళ ఫిల్మ్ ప్రొడ్యూసర్ కౌన్సిల్‌ను సంప్రదించాలని కోరారు. హీరో ధనుష్‌కి ఇది నిజంగా పెద్ద షాకే అని చెప్పాలి.

## చెంచుల వీరనారిగా!



మహాపుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి స్థలపురాణం ఆధారంగా తెరకెక్కుతున్న భక్తిరసాత్మక చిత్రం 'కన్నప్ప'. మంచు విష్ణు టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రానికి ముఖేశ్‌కుమార్ సింగ్ దర్శకుడు. డా. మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ డ్రీమ్ ప్రాజెక్ట్‌లో ఆయనతోపాటు మోహన్‌లాల్, శరత్‌కుమార్, ప్రభాస్ ఇలా చాలామంచి స్టార్లు భాగమైన విషయం తెలిసిందే. ఈ పాన్ ఇండియా మూవీ షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌ని వేగవంతం చేశారు. సోమవారం ఈ సినిమాలో చెంచువీరనారిగా నటిస్తున్న మధుబాల ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. సినిమాపై ఉన్న ఆసక్తిని రెట్టింపు చేసేలా ఈ పోస్టర్ డిజైన్ చేశామని, సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. త్వరలోనే సినిమా విడుదల కానుంది. ఈ పాన్ ఇండియా మూవీ షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌ని వేగవంతం చేశారు. సోమవారం ఈ సినిమాలో చెంచువీరనారిగా నటిస్తున్న మధుబాల ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు.

## ఓదెల మల్లన్న గుళ్లో బోనాల జాతర!



'ఓదెల రైల్వేస్టేషన్' సినిమాకు సీక్వెల్‌గా రాబోతున్న చిత్రం 'ఓదెల 2'. తమన్నా ఇందులో వైవిధ్యమైన పాత్ర పోషిస్తున్నది. అశోక్‌తేజ దర్శకుడు. మధు క్రియేషన్స్, సంపత్‌నంది టీమ్‌వర్క్స్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంపత్‌నంది దర్శకత్వ పర్యవేక్షణ చేస్తుండటం విశేషం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ ఆర్‌ఎఫ్‌సీలో జరుగుతున్నది. అక్కడ ప్రత్యేకంగా నిర్మించిన ఓదెల మల్లన్న టెంపుల్ సెట్‌లో ట్కక్లైమాక్స్‌ని చిత్రీకరిస్తున్నారు. తమన్నా, ఇతర నటీనటులతో పాటు 800మంది జూనియర్ ఆర్టిస్టులు ఈ షూటింగ్‌లో పాల్గొంటున్నారు. సినిమాకు ఈ ఎపిసోడ్ అత్యంత కీలకమని, అందుకే ఖర్చుకు వెనుకాడటం లేదని మేకర్స్ తెలిపారు. బోనాల పండుగ నేపథ్యంలో ఈ ఎపిసోడ్ ఉంటుందని, బోనాల టైమ్‌లోనే ఈ షూటింగ్ జరగడం కోఇన్సిడెంట్ అని దర్శకుడు చెప్పారు. ఈ సందర్భంగా చీరకట్టుకొని, తలపై బోనం మోస్తూ ఉన్న తమన్నా పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. దర్శకుడు సంపత్‌నంది గైడెన్స్‌తో ప్రతిష్టాత్మకంగా అశోక్‌తేజ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా, యువ, నాగమహేశ్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్‌రాజన్.ఎస్, సంగీతం: అజనీశ్ లోకనాథ్. సినిమాకు ఈ ఎపిసోడ్ అత్యంత కీలకమని, అందుకే ఖర్చుకు వెనుకాడటం లేదని మేకర్స్ తెలిపారు. బోనాల పండుగ నేపథ్యంలో ఈ ఎపిసోడ్ ఉంటుందని, బోనాల టైమ్‌లోనే ఈ షూటింగ్ జరగడం కోఇన్సిడెంట్ అని దర్శకుడు చెప్పారు. సినిమాకు ఈ ఎపిసోడ్ అత్యంత కీలకమని, అందుకే ఖర్చుకు వెనుకాడటం లేదని మేకర్స్ తెలిపారు. బోనాల పండుగ నేపథ్యంలో ఈ ఎపిసోడ్ ఉంటుందని, బోనాల టైమ్‌లోనే ఈ షూటింగ్ జరగడం కోఇన్సిడెంట్ అని దర్శకుడు చెప్పారు.

## నాకే ఎందుకిలా అయితాందిర భాయ్...



రామ్ పోతినేని, పూరీజగన్నాథ్‌ల 'డబుల్ ఇస్మార్ట్' చిత్రం ఆగస్ట్ 15న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర అవుతున్న కొద్దీ ప్రమోషన్స్‌ని చిత్రబృందం వేగవంతం చేసింది. ఈ సినిమాకు సంబంధించిన ప్రచార చిత్రాలకు మంచి ఆదరణ లభిస్తున్నదని, ఇప్పటివరకూ విడుదలైన రెండు పాటలు ఆడియన్స్‌ని అలరిస్తున్నాయని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా సోమవారం ఈ సినిమాకు చెందిన మూడో పాటను మేకర్స్ విడుదల చేశారు. 'క్యా లఫ్డా.. క్యా లఫ్డా.. క్యా లఫ్డా హే.. వై రబ్బా.. వై రబ్బా.. వై రబ్బా వై.. నాకే ఎందుకిలా అయితాందిరా భాయ్..' అంటూ సాగే ఈ పాటను శ్రీహర్ష ఈమని రాయగా, మణిశర్మ స్వరపరిచారు. ధనుంజయ్ సీపాన, సింధూజ ఆలపించారు. వెరాన్ట్ రొమాంటిగ్గా, ట్రెండీగా ఈ పాటను పూరీ తెరకెక్కించినట్టు పాట చూస్తే అర్థమవుతుంది. కావ్యా థాపర్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో సంజయ్‌దత్ పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తారు. సామ్ కె.నాయుడు, జియాని జియాన్నెలి ఛాయాగ్రహణం అందించిన ఈ చిత్రాన్ని పూరీ కనెక్ట్స్ పతాకంపై పూరీజగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మించారు.


## రాజా సాబ్ వింటేజ్ లుక్...!

పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ చేస్తున్న సినిమాల సినేరియానే భిన్నంగా ఉంటున్నాయి. హాలీవుడ్‌ని తలపించే సినిమాలు చేస్తున్నారాయన. ఇప్పటివరకూ వచ్చిన సినిమాలన్నీ దాదాపు అలాంటివే. ప్రస్తుతానికి ఆ విధానానికి కాస్త కామా పెట్టి, ఆయన చేస్తున్న పూర్తి స్థాయి తెలుగు సినిమా 'రాజా సాబ్'. ఇది ఫక్త్ టాలీవుడ్ మార్క్ ఎంటర్‌టైనర్ అని చెప్పాలి. పైగా తన ఇమేజ్‌కి భిన్నంగా రొమాంటిక్ హారర్ కామెడీ కథలో ప్రభాస్ నటించడం మరో విశేషం. పీపుల్ మీడియా ఫ్యాక్టర్ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు మారుతి. విడుదలకు ముందే ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న పాన్‌ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏడాది ముందు నుంచే మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేశారు. సోమవారం ఈసినిమా గ్లింప్స్‌ని విడుదల చేశారు. ప్రభాస్ వింటేజ్ లుక్ ఈ గ్లింప్‌కే



కొత్త అందాన్ని తెచ్చిందని మేకర్స్ అంటున్నారు. ఈ సినిమా షూటింగ్ 40శాతం పూర్తయిందని, ప్రభాస్ ఫ్యాన్స్‌కు ఎప్పటికీ గుర్తుండిపోయే తీపి జ్ఞాపకంగా ఈసినిమా నిలుస్తుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

## చికిత్స కోసం యూఎస్‌కు షారుఖ్‌ఖాన్..!



బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్‌ఖాన్ యూఎస్‌కు వెళ్లనున్నాడన్న వార్త ఒకటి బీటౌన్‌లో రౌండప్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం కంటి నొప్పి కారణంగా డాక్టర్లను సంప్రదించాడు షారుఖ్‌ఖాన్. అయితే అత్యవసర చికిత్స కోసం యూఎస్ వెళ్లాలని డాక్టర్లు సూచించారు. ఈ నేపథ్యంలో షారుఖ్‌ఖాన్ ఇవాళ రాత్రి కానీ లేదా రేపు యూఎస్‌కు పయనం కానున్నాడట. షారుఖ్ ఖాన్ వెంట సతీమణి గౌరీఖాన్, కుమారుడు ఆర్యన్ ఖాన్ కూడా యూఎస్‌కు వెళ్లనున్నట్టు తెలుస్తోంది. ఎవరూ ఊహించని విధంగా షారుఖ్‌ఖాన్‌కు అత్యవసర చికిత్స అని వార్తలు రావడంతో ఆందోళనకు లోనవుతున్నారు అభిమానులు. బాద్ షా కంటి బాధ నుంచి త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నారు. ఈ ఏడాది కోల్‌కతాలో ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా షారుఖ్‌ఖాన్ వడదెబ్బకు లోనైన విషయం తెలిసిందే.